ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 25.09.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. TGPSC నిర్వహించిన గ్రూప్ వన్ పోటీ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను కమిషన్ నిన్న రాత్రి విడుదల చేసింది.
2. రాష్ట్రంలో ఆరు కొత్త గిరిజన–బంజారా భవనాల నిర్మాణానికి, తొమ్మది భవనాల్లో అదనపు సదుపాయలకు ప్రభుత్వం 16 కోట్ల రూపాయలు మంజూరు చేసింది.
3. కరీంనగర్లో జరిగిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.
4. పర్వతమాల పరియోజన ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని యాదగిరిగుట్ట సహా నాలుగు ప్రాంతాల్లో రోప్ వేలు ఏర్పాటు చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ బిడ్ లు ఆహ్వానించింది.

గ్రూప్-1 ఫలితాలు

రాష్ట్రంలో 562 గ్రూప్-వన్ సర్వీసు పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను నిన్న అర్ధరాత్రి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. అభ్యర్థులు ఎంపిక చేసుకున్న పోస్టుల ప్రాధాన్య క్రమం, ప్రధాన పరీక్షలో వచ్చిన మార్కుల మెరిట్, రిజర్వేషన్, రోస్టర్ ఆధారంగా ఆయా పోస్టులకు ఎంపికైన వారి వివరాలు వెల్లడించింది. హైకోర్టు సింగిల్‌జడ్జి ఇటీవల ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం నిన్న నిలిపివేయడంతో ఈ ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 563 పోస్టుల్లో 562 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.

డెస్క్

అడ్లూరి

రాష్ట్రంలో ఆరు కొత్త గిరిజన–బంజారా భవనాలతో పాటు, ఇప్పటికే ఉన్న తొమ్మిది భవనాలకు అదనపు సదుపాయాలు కల్పించేందుకు 16 కోట్ల 50 లక్షల రూపాయలు విడుదల చేయడానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... గిరిజనులు, బంజారాల సామాజిక–సాంస్కృతిక అభివృద్ధికి ఇది మరో కీలక అడుగని అన్నారు. ఈ సామాజిక వర్గాలకు ఆత్మగౌరవం, సంఘీభావానికి ఇవి ప్రతీకలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

పిఎస్

కరీంనగర్ స్వచ్ఛతా - బైట్

పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మనం ఆరోగ్యం ఉంటామని, భవిషత్ తరాలకు ఆరోగ్య సమాజాన్ని అందిస్తామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం సమీపంలో " ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాదంతో జిల్లా అధికారులతో కలిసి పరిశుభ్రత పనుల కార్యక్రమం నిర్వహించారు. మంత్రి చీపురు పట్టి మానేరు డ్యామ్ పరిసరాలు శుభ్రం చేసారు. విద్యార్థులతో కలిసి మానేరు పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను స్వయంగా తొలగించారు.

1) పొన్నం ప్రభాకర్................ బైట్

(రాష్ట్ర రవాణ బిసి సంక్షేమ శాఖ మంత్రి )

పీటీసీ – కరీంనగర్

రోప్ వేలు

పర్వతమాల పరియోజన ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం రోప్ వేలు ఏర్పాటు చేయనుంది. యాదగిరి గుట్ట, నల్గొండ జిల్లా కేంద్రంలోని హనుమాన్ కొండ, నాగార్జున కొండ నుంచి నాగార్జున సాగర్ డ్యామ్, పెద్దపల్లి జిల్లాలోని రామగిరి కోటకు రోప్ వేల నిర్మాణం చేపట్టనుంది. ఈమేరకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) పరిధిలోని జాతీయ రహదారుల లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఎల్ఎంఎల్)కు బాధ్యతలు అప్పగిస్తూ కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) కోసం ఎన్‌హెచ్ఏఐ బిడ్‌లను ఆహ్వానించింది.

డెస్క్

Seva Parv -12 - రక్షణ ఆవిష్కరణలు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సేవా-సుపరిపాలనే మంత్రంగా దేశంలో పరివర్తన కోసం నిరంతరం కృషి చేస్తోంది. సేవా పర్వ్ - సీరీస్ లో భాగంగా, మోదీ ప్రభుత్వం సృజనాత్మకతతో రక్షణ రంగాన్ని బలోపేతం చేసిన తీరుపై ప్రత్యేక కథనాన్ని అందిస్తున్నాము.

(Capsule)

*"నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్ళుగా రక్షణ రంగ ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇన్నోవేషన్స్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్, దీన్నే ఐడెక్స్ అటున్నాం ... ఆవిష్కరణలను పెంపొందించే పర్యావరణ వ్యవస్థను సృష్టించడమే 2018లో ప్రాంభించిన అయిడెక్స్ ఉద్దేశ్యం. ఇది పరిశోధన అభివృద్ధి సంస్థలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌లు వ్యక్తిగత ఆవిష్కర్తలకు కూడా భాగం కల్పించి రక్షణలో సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. మహాబలిపురంలో ఐడెక్స్‌ను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సాంకేతికత, ఆవిష్కరణ, పరిశోధన అభివృద్ధి ప్రాధాన్యతను వక్కాణించారు.*

*(S/B – PM BYTE)*

*MSMEలు, స్టార్టప్‌లు, R&D తో పాటూ విద్యాసంస్థలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికోసం 1.5 కోట్ల రూపాయల వరకు iDEX గ్రాంట్లను అందించింది. ఇంకా iDEX-మద్దతు ఉన్న స్టార్టప్‌లు, MSMEల నుంచి సాయుధ దళాలు 2,400 కోట్ల రూపాయలకు విలువైన 43 వస్తువులను సేకరిస్తున్నాయి. గత కొన్నేళ్ళుగా వచ్చిన మార్పులు దేశంలో ఒక వినూత్న సంస్కృతిని సృష్టించటంతో ఇప్పుడు రక్షణ ఆవిష్కారాలకోసం ఒక విస్పష్టమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పడింది. రక్షణ రంగ స్వావలంబన సాధించే దిశగా దేశం ఇప్పుడు పురోగమిస్తోంది".*

ఎమ్.ఎస్.ఎల్

సిరిసిల్ల మావోయిస్టు

ఛత్తిస్ గఢ్ లోని అంబుజామాడ్ లో ఈనెల 21న జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసా మృతదేహం కొద్దిసేపటి క్రితం స్వగ్రామమైన రాజన్న సిరిసిల్ల జిల్లా గోపాల్ రావు పల్లి కి చేరుకుంది. ఆయన సోదరుడు కడారి కరుణాకర్ రెడ్డి అంబులెన్స్ లో స్వగ్రామానికి కోసా మృతదేహాన్ని తీసుకువచ్చారు. విప్లవ బాట పట్టిన 45 సంవత్సరాలకు నిర్జీవంగా స్వగ్రామానికి రావడంతో కడసారి చూపు కోసం ప్రజలు, విప్లవ అభిమానులు భారీగా తరలివచ్చారు.

పీటీసీ – సిరిసిల్ల

కరీంనగర్ దీన్ దయాళ్

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని కరీంనగర్ లోని చైతన్యపురి కాలనీ శ్రీ మహాశక్తి దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

పీటీసీ – కరీంనగర్

మంచిర్యాల జీఎస్టీ

జీఎస్టీ సంస్కరణ లతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. మంచిర్యాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ బాబు ఆకాశవాణి తో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు జి.ఎస్.టి. 2.0 దసరా కానుక ఇచ్చారన్నారు.

(సౌండ్ బైట్ ... ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు..)

పీటీసీ మంచిర్యాల

భద్రాద్రి మంత్రి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు, భరోసా, భద్రత అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

పీటీసీ భద్రాద్రి

సిరిసిల్ల గరీబ్ అన్నయోజన - బైట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు తనలాంటి ప్రజలకు మేలు చేస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన లబ్ధిదారు రాపెల్లి సంతోష్ ఆకాశవాణికి తెలిపారు.

(బైట్ - రాపెల్లి సంతోష్)

పీటీసీ సిరిసిల్ల

నిర్మల్ పోషణ్

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 932 అంగన్ వాడీ పాఠశాలల్లో పోషణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఇన్చార్జ్ సంక్షేమ శాఖ అధికారి ఫైజాన్ అహ్మద్ ఆకాశవాణితో మాట్లాడుతూ తెలిపారు.

(సౌండ్ బైట్ - ఫైజాన్ అహ్మద్)

పీటీసీ – నిర్మల్

నల్గొండ పోషణ

పోషణ మాసంలో భాగంగా నల్లగొండలోని ఎఫ్.సీ.ఐ డివిజన్ కార్యాలయంలో ఆరోగ్యకరమైన తక్కువ కొవ్వు, చక్కెర గల ఆహార పదార్థాల తయారీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొని పోషకాహార విలువలు కలిగిన వంటలు చేసి వాటి గురించి వివరించారు.

పీటీసీ నల్గొండ

ఎంఎస్ఎంఈ

తెలంగాణ ప్రభుత్వం మహిళా వ్యాపారవేత్తల కోసం ఏర్పాటు చేసిన వియ్ హబ్ ఆధ్వర్యంలో, ప్రపంచ బ్యాంక్ సహకారంతో మహిళా యాక్సిలరేషన్ ప్రోగ్రామ్ - RAMP తొలి కోహార్ట్ ప్రారంభమైంది. 13 జిల్లాలకు చెందిన 45 మంది మహిళల నేతృత్వంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల యూనిట్లు (MSMEలు) దీనికి ఎంపికయ్యాయి. 2027 మార్చి వరకు వీటికి సామర్థ్యవృద్ధి శిక్షణ, రంగాలవారీగా మెంటార్‌షిప్, ఆర్థిక అనుసంధానాలు, మార్కెట్ యాక్సెస్ సపోర్ట్ అందించనున్నారు.

ఎంఎస్ఎల్

ఆర్టీసీ ఏఐ

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ - ఆర్టీసీ కృత్రిమ మేధ - ఏఐ సేవలను వినియోగంలోకి తెచ్చింది. ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి

అనుగుణంగా సర్వీసుల ఏర్పాటు వంటి సేవలకు ఏఐని వినియోగించుకోబోతున్నట్లు ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలియజేసింది.

డెస్క్